

త్రివర్ణ విద్యుద్దీపాలంకరణలో కలెక్టరేట్

ఎత్తర జెండా..

- నేడే జెండా పండుగ
- స్వాతంత్ర్య దినోత్సవానికి సర్వం సిద్ధం
- జిల్లావ్యాప్తంగా రెపరెపలాడనున్న త్రివర్ణం
- ఊరూరా వేడుకలకు ఏర్పాట్లు
- పరేడ్ మైదానం ముస్తాబు
- అలరించనున్న శకటాలు, ప్రదర్శనలు



పరేడ్ మైదానంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ

పుట్టపర్తిరూరల్, ఆగస్టు 14: స్వాతంత్ర్య వేడుకలకు జిల్లా ముస్తాబైంది. ఊరూరా వేడుకల నిర్వహణకు సన్నాహాలు చేసుకున్నారు. హర్ ఘర్ తిరంగా ర్యాలీలు, ప్రత్యేక కార్యక్రమాలతో వారం రోజులుగా జిల్లాలో స్వాతంత్ర్య దినోత్సవ సందడి నెలకొంది. ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేయాలన్న కేంద్ర ప్రభుత్వ పిలుపుమేరకు జాతీయ జెండాలు విపరీతంగా కొనుగోలు చేశారు. వాటిని ఇళ్లపై ఎగురవేసేందుకు సిద్ధమయ్యారు. దీంతో ఊరూవాడా స్వాతంత్ర్య దినోత్సవాన్ని అట్టహాసంగా నిర్వహించనున్నారు. జిల్లాస్థాయి వేడుకలకు పుట్టపర్తిలోని శిరసాని పోలీసు పరేడ్ మైదానం సర్వం సిద్ధమైంది. జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, ఎస్పీ రత్న బుధవారం పరేడ్ మైదానంలో ఏర్పాట్లను పరిశీలించారు. వేదిక, అతిథులకు సీటింగ్ ఏర్పాటు చేశారు. ఏర్పాట్లలో లోటుపాట్లకు తావివ్వొద్దని కలెక్టర్, ఎస్పీ ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్, ఏఎస్పీ విష్ణు, ఆర్డీఓ భాగ్యరేఖ, డీఆర్‌డీఏ పీడీ నరసయ్య పాల్గొన్నారు.



ధర్మవరంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు, విద్యార్థులు

సేవాపురస్కారాలకు 472 మంది ఎంపిక

పుట్టపర్తి, ఆగస్టు 14: జిల్లాలో వివిధ శాఖల్లో మెరుగైన పనితీరు కనబరచిన 472 మంది అధికారులు, ఉద్యోగులను ఉత్తమ సేవాపురస్కారాలకు ఎంపిక చేశారు. స్థానిక పోలీసు పరేడ్ మైదానంలో గురువారం నిర్వహించే స్వాతంత్ర్య వేడుకల్లో మంత్రి సవిత చేతుల మీదుగా వారికి ప్రశంసాపత్రాలు అందజేయనున్నారు. వీరిలో జిల్లాస్థాయి అధికారులు 48 మంది, 424 మంది ఉద్యోగులు ఉన్నారు.

చేనేత వస్త్రాలు ధరిద్దాం

- మంత్రి సవిత పిలుపు

పెనుకొండ, ఆగస్టు 14: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చేనేత వస్త్రాలు ధరిద్దామని బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి సవిత పిలుపునిచ్చారు. పెనుకొండలో బుధవారం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తిని చాటేలా చేనేత వస్త్రాలు ధరించాలన్నారు.

పలు ప్రాంతాల్లో వర్షం

పుట్టపర్తిరూరల్, ఆగస్టు 14: జిల్లావ్యాప్తంగా మంగళవారం రాత్రి పలుప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసినట్లు వాతావరణ శాఖాధికారులు ప్రకటనలో తెలిపారు. అమరాపురంలో అత్యధికంగా 61.4 మి.మీ. వర్షపాతం నమోదైందన్నారు. రొళ్ల 48.4, గుడిబండ 37.6, సోమందేపల్లి 32.4, అగళి 14.4, రొద్దం 13.0, బుక్కపట్నం 12.2, మడకశిర 9.8, కనగానపల్లి, కొత్తచెరువు 9.2, గోరంట్ల 8.2, పుట్టపర్తి 5.6, పెనుకొండ 3.8, పరిగి 3.4, బత్తలపల్లి 2.2, కదిరిలో 1.8 మి.మీ వర్షం కురిసినట్లు చెప్పారు. జల్లాలో సగటున 8.5 మి.మీ. వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.

ఇంటి బిల్లులు మంజూరు చేస్తాం



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్

కదిరి, (అమడగూరు), ఆగస్టు 14: నూతన, పాత ఇంటి నిర్మాణ బిల్లులు పెట్టుకుంటే వాటిని మంజూరు చేస్తామని, లేకపోతే అవి రద్దు అవుతాయని గృహ నిర్మాణ ఏఈ సతీష్ స్పష్టం చేశారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ మునీయప్ప ఆధ్వర్యంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ ప్రసాదర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. హార్టికల్చర్ అధికారి స్వాతి మాట్లాడుతూ పండ్లమొక్కల పెంపకంపై ఆసక్తి ఉన్న రైతులు ముందుకు రావాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంఈఓ జిల్లాన్ బాషా, జడ్పీటీసీ కవిత, తహసీల్దార్ రామనాథ్‌రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ఉద్యాన పంటల సాగుకు దరఖాస్తు చేసుకోండి

నంబులపూలకుంట, ఆగస్టు 14: ఉపాధి పథకం ద్వారా ఉద్యాన పంటల సాగుకు రైతులు దరఖాస్తు చేసుకోవాలని ఏపీడీ రమేష్‌బాబు సూచించారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యానవన పంటల సాగుకు మండలానికి రెండు వందల ఎకరాలకు అనుమతి వచ్చిందని, ఇప్పటివరకూ 80 ఎకరాలకు మాత్రమే దరఖాస్తులు వచ్చాయని అన్నారు. ఈ పథకం ఉపయోగాలను వివరించి, రైతులు దరఖాస్తులు చేసేకునేలా అవగాహన కల్పించాలని అన్నారు. మండల వ్యాప్తంగా 4 వేల మంది కూలీలు పనిచేసేలా ప్రణాళికలు తయారు చేయాలన్నారు. కూలీల ఇళ్ల వద్దకు వెళ్లి వారికి పనుల కల్పించేలా చూడాలన్నారు. సమావేశంలో ఏపీఓ చంద్రశేఖర్, ఈసీ రమేష్, టెక్నికల్, ఫీల్డు అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

తూతూమంత్రంగా సామాజిక తనిఖీ

గాండ్లపెంట, ఆగస్టు 14: మండలంలో అధికారులు తూతూ మంత్రంగా సామాజిక తనిఖీలు చేపట్టారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉపాధి పథకంలో 2023-24లో రూ.88 లక్షలతో ఉపాధి పనులు చేపట్టారని, ఎక్కడా అవినీతే జరగలేదని ఆ అధికారులు తేల్చిచెప్పడమే ఇందుకు నిదర్శనం. చేపట్టిన పనులన్నీ సవ్యంగా జరిగాయని సామాజిక తనిఖీ బృందం స్థానిక సచివాలయంలో బుధవారం నిర్వహించిన గ్రామసభలో స్పష్టం చేసింది. సమావేశంలో అధికారులు తప్ప పట్టుమని పదిమంది కూలీలు కూడా హాజరుకాలేదు. కార్యక్రమంలో ఈఓఆర్‌డీ సునీత, ఈసీ సుబ్బారెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



గ్రామసభలో పాల్గొన్న అధికారులు

పుట్టపర్తి అర్బన్ సీఐ బాధ్యతల స్వీకరణ



పుట్టపర్తిరూరల్: జిల్లా కేంద్రంలోని అర్బన్ పోలీసుస్టేషన్ సీఐగా సునీత బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడి సీఐ పీవీ.కొండారెడ్డి సత్యసాయి జిల్లా వీఆర్‌కు వెళ్లారు.

ఆర్యవైశ్య సంఘం కమిటీ ఏకగ్రీవం

ధర్మవరం, ఆగస్టు 14: ఆర్యవైశ్యసంఘం పట్టణ అధ్యక్షుడిగా జూటూరు రమణయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సుదర్శన గుప్తాను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష పదవికి జూటూరు రమణయ్య, ఎల్లంపల్లి సుదర్శన గుప్తా, జయంతి వినోద్‌కుమార్, కర్ణాటక ముకుంద, గోపాచంద్ర నామినేషన్లు దాఖలు చేశారు. స్థానిక పాత ఆర్యవైశ్య కొత్తసత్రంలో సంఘం కులపెద్దలు సమావేశం నిర్వహించి, ఏకగ్రీవానికి కలిసిరావాలని సూచించారు. దీంతో రమణయ్య, సుదర్శనగుప్తాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరిని ఆర్యవైశ్య సంఘం నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు కలవల రాంకుమార్, కలవల మురళి, ఓపీ ప్రసాద్, శ్రీహరి, రేపాకుల సురేశ్‌బాబు, బండ్లపల్లిరంగనాథ్, పెనుజూరి నాగరాజు, గ్రంధి శ్రీనివాసులు, రామకృష్ణ పాల్గొన్నారు.



పట్టణ అధ్యక్షుడు, వర్కింగ్ ప్రెసిడెంట్‌ను సన్మానిస్తున్న సభ్యులు

రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ

కదిరి, ఆగస్టు 14: కదిరి, ఎస్పీకుంట రహదారి నిర్మాణానికి గాండ్లపెంట మండలంలోని కమతంపల్లి సమీపంలో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ బుధవారం భూమిపూజ చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకున్నా, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలపెట్టుకుం టున్నామని అన్నారు. తాము ఆర్‌అండ్‌బీ మంత్రితో మాట్లాడి ఈరోడ్డు పూర్తి చేయడానికి చొరవ తీసుకున్నామన్నారు. బైపాస్ రోడ్డు నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోతున్న వారికి గత ప్రభుత్వం ఎకరాకు రూ. 30 లక్షలు ప్రకటించింది. అయితే నల్లచెరువు జడ్పీటీసీ సభ్యుడికి మాత్రం అడ్డగోలుగా ఎకరాకు రూ.3.20 కోట్లను మంజూరు చేసిందన్నారు. దీనిపై అభ్యంతరం తెలపగా.. ఎకరాకు రూ.కోటి 20 లక్షలు ఇచ్చేలా సంప్రదింపులు జరిపామని, ఆయనతో పాటు మరో 20 మందికి అదే ధర చెల్లిస్తున్నామని అన్నారు. తాము కక్షలు పెట్టుకోకుండా అందరికీ డబ్బు చెల్లిస్తున్నామని పేర్కొన్నారు. కాంట్రాక్టర్ క్రిష్ణ మోహన్‌నాయుడికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సీని యర్ న్యాయవాది ప్రభాకర్‌రెడ్డి, నాయ కులు అంజనప్పనాయుడు, ఆనంద్, ప్రసాద్, పలురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రహదారి పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే కందికుంట

పుట్టమానుచెరువు పరిశీలన

పట్టణానికి సమీపంలో ప్రభుత్వ షాదీ మహల్ దగ్గరలో ఉన్న పుట్టమాను చెరువు వంకను ఎమ్మెల్యే పరిశీలించారు. నీరు వెళ్లకుండా వంకకు మట్టి అడ్డం వేయడంతో ఇబ్బంది ఏర్పడిదని స్థానికులు ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేశారు. అందుకు స్పందించి ఎమ్మెల్యే ఇరిగేషన్, మున్సిపల్ అధికారులను పిలిపించి వెంటనే కాలువ పూడిక తీసి నీరు పోయేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆయన వెంట వాల్మీకి విద్యాసంస్థల అధినేత అనిల్ కుమార్‌రెడ్డి ఇతర నాయకులు ఉన్నారు.

నిష్పక్షపాతంగా పనిచేస్తాం

సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి: ఎస్పీ రత్న

ధర్మవరం, ఆగస్టు 14: కేసుల దర్యాప్తులో నిష్పక్షపాతంగా పనిచేస్తామని జిల్లా ఎస్పీ రత్న పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం వన్‌టౌన్, టూటౌన్, రూరల్ పోలీస్‌స్టేషన్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది కొరత, వారి సమస్యలు, పెండింగ్‌లో కేసులపై ఆరాతీశారు. పాస్‌పోర్టుల సమస్యలనూ పరిశీలించారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడారు. ఎన్నికల ముందు, తరువాత జరిగిన సంఘటనపై కూడా దృష్టి సారించామన్నారు. గ్రామాల్లో ఆధిపత్యం కోసం చిన్నచిన్న సంఘటనలు జరుగుతున్నాయని, వాటిపై దృష్టిసారించామని అన్నారు. గ్రామాల్లో ఎవరూ.. ఎలాంటి గొడవల జోలికి వెళ్లరాదని, ఏవైనా సమస్యలుంటే పోలీసుల దృష్టికి తీసుకొని రావాలని సూచించారు. పోలీసుపరంగా వాస్తవ పరిస్థితులను తెలుసుకుని నిష్పక్షపాతంగా పనిచేస్తామన్నారు. గొడవలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. బాధితుల పట్ల మానవత్వంతో వ్యవహరిస్తామన్నారు. ప్రజల నుంచి వినతులను ఏసమయంలోనైనా తీసుకోవడానికి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో పర్యటించి...



మాట్లాడుతున్న ఎస్పీ రత్న

శాంతియుత వాతావరణం కల్గించేలా చూస్తామన్నారు. యువత కూడా అనవసరమైన గొడవలకు వెళ్లకుండా ఉండేలా అవగాహన కల్పిస్తామన్నారు. చోరీలు, చైన్‌స్నాచింగ్ జరిగినప్పుడు వాటిని త్వరగా ఛేదించడానికి అన్ని చర్యలు చేపడుతామన్నారు. ముఖ్యంగా పోలీస్‌స్టేషన్‌లకు సమస్యలపై వచ్చే ప్రజల పట్ల సిబ్బంది గౌరవంగా మెలగాలన్నారు. ఈ సమావేశంలో డీఎస్పీ శ్రీనివాసులు, సీఐలు సుబ్రహ్మణ్యం, అశోక్‌కుమార్, ఎస్ఐలు పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ

ముదిగుబ్బ, ఆగస్టు 14: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులు అరికట్టాలని కూటమి నాయకులు బుధవారం రాత్రి కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ సర్కిల్ నుంచి ఎన్టీఆర్ కూడలి వరకు ఈ ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడ్డారు. వారు మాట్లాడుతూ.. బంగ్లాదేశ్‌లో మహిళలపై దాడులు, హిందువులను చంపడం మానుకోవాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల కన్వీనర్ సోమల ప్రకాష్, జనసేన మండల కన్వీనర్ గుర్రం జయచంద్ర, పసుపులేటి వెంకటేష్, అంబటి ప్రకాష్, హనీఫ్, ఇందుకూరు బాబు, ప్రసాద్, గణపర్తి రమేష్, అశోక్, నారాయణస్వామి, వెంకటేష్, రంగనాయకులు, నాని, చలపతి పాల్గొన్నారు.



కొవ్వొత్తులతో ర్యాలీ చేస్తున్న కూటమి నాయకులు



రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న డీఎస్పీ

రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్

కదిరి, ఆగస్టు 14: స్థానిక పోలీస్ స్టేషన్‌లో రౌడీ షీటర్లకు, గంజాయి, లాటరీ బెట్టింగ్, పాత ముద్దాయిలకు డీఎస్పీ శ్రీలత బుధవారం కౌన్సెలింగ్ ఇచ్చారు. అసాంఘిక కార్యకలాపాలలో వీరి ప్రమేయం ఉన్నట్లు తెలితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కౌన్సెలింగ్ అనంతరం తహసీల్దార్ మురళీక్రిష్ణ వద్ద బైండోవర్ చేశారు. కార్యక్రమంలో పట్టణ సీఐ నారాయణరెడ్డి, ఎస్ఐ బాబ్‌జాన్ పాల్గొన్నారు.

వైద్యులపై దాడులను అరికట్టాలి

కొత్తచెరువు: వైద్యులు, వైద్య విద్యార్థులపై జరుగుతున్న దాడులను అరికట్టేలా చర్యలు తీసుకోవాలని 104 విలేజ్‌హెల్త్ క్లినిక్ వైద్యుడు శివరాం కోరారు. మండలంలోని మైలసముద్రంలో బుధవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కలకత్తాలో వైద్యవిద్యార్థిని అతికిరాతకంగా హత్యచేసిన నిందితుడ్ని కఠినంగా శిక్షించాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్ఓ అనూష, ఏఎన్ఎం సుగుణమ్మ, హెల్త్ అసిస్టెంట్ అశోక్‌కుమార్‌రెడ్డి, 104 డీఈఓ అరుణ్‌సాయి, ఆశావర్కర్లు పాల్గొన్నారు.



మైలసముద్రంలో డాక్టర్ శివరాం, వైద్యసిబ్బంది నిరసన

అప్పులబాధతో ఆటో డ్రైవర్ ఆత్మహత్య



హరి (ఫైల్)

ధర్మవరం రూరల్, ఆగస్టు 14: మండలంలోని పోతుకుంట గ్రామంలో ఆటో డ్రైవర్ హరి (39) అప్పుల బాధతో ఉరేసుకొని బుధవారం ఆత్మహత్య చేసుకున్నాడు. హరి ఇంటి నిర్మాణం కోసం ఇటీవల రూ.5 లక్షలకు పైగా అప్పులు చేశాడు. అప్పులు తీర్చే మార్గం లేక మనస్తాపం చెందిన హరి బుధవారం తెల్లవారుజామున ఇంటి పైనున్న గదిలో వైరుతో ఉరేసుకుని, ఆత్మహత్య చేసుకున్నాడు. ఉదయం గమనించిన కుటుంబసభ్యులు రూరల్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతదేహాన్ని పోలీసులు ధర్మవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. హరికి భార్య లక్ష్మీదేవి, కూతురు ఉన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



ధర్మవరంలో ర్యాలీని ప్రారంభిస్తున్న బీజేపీ నాయకులు



కొత్తచెరువులో ఎన్‌సీసీ కెడెట్‌ల ర్యాలీలో పాల్గొన్న డీఈఓ

ఇంటింటా జెండా ఎగురవేయాలి

ధర్మవరం, ఆగస్టు 14: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురష్కరించుకుని ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేయాలని బీజేపీ నాయకులు హరీశ్ పేర్కొన్నారు. బుధవారం హర్ ఘర్ తిరంగ కార్యక్రమంలో భాగంగా బీజేపీ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కాలేజ్ సర్కిల్ నుంచి కళాజ్యోతి, ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా గాంధీనగర్ సర్కిల్ వరకు కొనసాగింది. కార్యక్రమంలో బీజేపీ నాయకులు అంబటి సతీశ్, జింకా చంద్రశేఖర్, గిర్రాజు నగేశ్, సాకే ఓబులేసు, గుండా పుల్లయ్య, గొట్లూరు చంద్ర, నబీరసూల్, చంద్రమహేశ్ పాల్గొన్నారు.

పాత టీడీపీ కార్యాలయంలో వేడుకలు

స్వాతంత్ర దినోత్సవాన్ని గాంధీనగర్‌లోని పాత టీడీపీ కార్యాలయంలో నిర్వహిస్తున్నామని, దీనికి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ పాల్గొంటున్నారని టీడీపీ నాయకులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గురువారం ఉదయం 8-30 గంటలకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొనాలని అన్నారు.



ముదిగుబ్బలో జాతీయ జెండాతో బీజేపీ నాయకులు

కొత్తచెరువు: స్థానిక మంగళకర పాఠశాలకు చెందిన ఎన్‌సీసీ విద్యార్థులు, పాఠశాల విద్యార్థులు జిల్లా విద్యాశాఖ అధికారిణి మీనాక్షి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. జిల్లా పరిషత్ బాలుర పాఠశాల నుంచి శ్రీకృష్ణదేవరాయల సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం నెహ్రూ కూడలిలో మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు.

ముదిగుబ్బ: స్వాతంత్ర్య దినోత్సవం నేపథ్యంలో మండల బీజేపీ కన్వీనర్ సోమల ప్రకాష్ ముదిగుబ్బలో రెండు వందల జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పసుపులేటి వెంకటేష్, అనీఫ్, గణపర్తి రమేష్, నాగేంద్ర, నాని పాల్గొన్నారు.

కదిరి అర్బన్ : కదిరి మండలంలోని నడింపల్లిలో బుధవారం ఖాద్రీ మండల సమాఖ్య ఆధ్వర్యంలో ముందస్తు స్వాతంత్ర్య ఉత్సవాలు జరుపుకున్నారు. వెలుగు ఏపీఎం శారద అధ్యక్షతన గ్రామంలో జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. గ్రామం నడిఒడ్డును మానవహారం ఏర్పాటు చేసి, ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సీసీ నిర్మల, వీఓఏలు, మహిళసంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఓబుళదేవరచెరువు: మండలకేంద్రంలో జాతీయ జెండాలను విక్రయించే దుకాణాలు విద్యార్థులు, తల్లిదండ్రులతో రద్దీగా మారాయి. విద్యార్థులు చిన్న పతకాలు, పెద్ద పతకాలు కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపారు.



నడింపల్లిలో ప్రతిజ్ఞ చేస్తున్న సభ్యులు



ఓడీసీలో త్రివర్ణ పతాకాలు కొనుగోలు చేస్తున్న చిన్నారులు

పాఠశాలలో అవగాహన

కొత్తచెరువు, ఆగస్టు 14: స్థానిక శ్రీచైతన్య ఇంగ్లీషు మీడియం పాఠశాలలో బేటీ బచావో.. బేటీ పడావోపై అవగాహన కార్యక్రమాన్ని ఓఎస్‌ఈ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ హసీనా బుధవారం నిర్వహించారు. పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నవీన్ కుమార్‌రెడ్డి, ఏఓ కేశవరెడ్డి, డీన్ హనుమంత్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

తనకల్లు, ఆగస్టు 14: మండలంలోని బాలసముద్రం ఎస్సీ కాలనీకి చెందిన టీడీపీ కార్యకర్త జంబు రామాంజనేయులు అనారోగ్యంతో ఇటీవల మరణించాడు. బుధవారం స్థానిక టీడీపీ నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. రూ. పదివేల ఆర్థిక సాయం అందచేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోవిందు, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సోంపాళ్యం నాగభూషణం, క్లస్టర్ ఇన్‌చార్జి పీజీ మల్లికార్జున, సీనియర్ నాయకుడు మల్లిపూలరవి, బూత్ కన్వీనర్ తిప్పయ్య, జిల్లా వాల్మీకి సంఘం అధ్యక్షుడు మలెం అశోక్, తమ్మిశెట్టి మల్లికార్జున, చిన్న కుళ్లాయ్యప్ప, జంబు శివ, శివరాం పాల్గొన్నారు.

వయనాడ్ వరద బాధితుల కోసం

విరాళాల సేకరణ

కదిరి అర్బన్, ఆగస్టు 14: కేరళ వయనాడ్ వరద బాధితుల సహాయార్థం బుధవారం సీఐటీయూ, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పట్టణంలో విరాళాలు సేకరించారు. ప్రభుత్వం, ప్రైవేటు సంస్థలో విరాళాలు సేకరించారు. రూ.10,240 సేకరించిన విరాళాన్ని కేరళ సీఎం రిలీఫ్ ఫండ్‌కు జమచేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జగన్మోహన్, ముస్తాక్, క్రిష్ణనాయక్, అంగన్‌వాడీ యూనియన్ నాయకురాళ్లు మాబున్నీషా, సుజాత, భాగ్యమ్మ, ఈశ్వరమ్మ, బాబ్‌జాన్ పాల్గొన్నారు.



విరాళాలు సేకరిస్తున్న సీఐటీయూ నాయకులు

సమస్యల పరిష్కారం కోసమే ప్రజాదర్బార్

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్



ప్రజాదర్బార్‌లో బాధితులతో మాట్లాడుతున్న మంత్రి పయ్యావుల కేశవ్

అనంతపురం అర్బన్, ఆగస్టు 14: సమస్యల పరిష్కారం కోసమే ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఆయన ప్రజాదర్బార్‌ను నిర్వహించారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన కార్యకర్తలు, ప్రజలతో ఆయన అర్జీలు స్వీకరించారు. ప్రజల సమస్యలను మంత్రి క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని ఆయన భరోసానిచ్చారు. పలు సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడారు. మరికొన్నింటినీ సంబంధిత శాఖలకు పంపించి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీపీఓ ప్రభాకర్‌రావు, ఉద్యాన శాఖ జిల్లా అధికారి నరసింహారావు, ఏపీఎంఐపీ పీడీ రఘునాథ్‌రెడ్డి, ఏపీడీ ఫిరోజ్ ఖాన్‌తోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

చీనీ టన్ను రూ.18 వేలు



అనంతపురం రూరల్, ఆగస్టు 14: అనంతపురం వ్యవసాయ మార్కెట్‌లో బుధవారం చీనీకాయలు టన్ను గరిష్ఠంగా రూ.18వేలు, కనిష్ఠంగా రూ.6వేలు, సరాసరి రూ.14వేలతో అమ్ముడుపోయినట్లు మార్కెట్ ఎంపిక శ్రేణికార్యదర్శి జయలక్ష్మి తెలిపారు. మార్కెట్‌కు మొత్తం 423 టన్నుల చీనీకాయలు వచ్చాయన్నారు.

టమోటా కిలో రూ.23



అనంతపురం రూరల్, ఆగస్టు 14: కక్కలపల్లి మార్కెట్‌లో కిలో టమోటా గరిష్ఠంగా రూ.23తో అమ్ముడుపోయినట్లు రాప్తాడు మార్కెట్ యార్డు కార్యదర్శి రాంప్రసాద్ తెలిపారు. మార్కెట్‌కు బుధవారం 4500 టన్నుల టమోటా దిగుబడులు వచ్చాయన్నారు. కిలో సరాసరి ధర రూ.13, కనిష్ఠ ధర రూ.7 పలికినట్లు ఆయన తెలిపారు.

జీడిపల్లికి ఇన్‌ఫ్లో 492 క్యూసెక్కులు

బెళుగుప్ప, ఆగస్టు 14: మండలంలోని జీడిపల్లి రిజర్వాయరుకు 492 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉన్నట్లు హంద్రీనీవా అధికారులు బుధవారం తెలిపారు. రిజర్వాయరులో ప్రస్తుతం 0.354 టీఎంసీల నీటి నిల్వ ఉందన్నారు.

అమెరికా ఆకాశంలో మువ్వన్నెల జెండా



స్కై డైవింగ్ ద్వారా జెండా ఎగురవేస్తున్న అఖిల్




అఖిల్ అభివాదం

అనంతపురం క్లాక్‌టవర్, ఆగస్టు 14: స్కై డైవింగ్ ద్వారా అమెరికాలో భారత జాతీయ జెండాను జిల్లాకు చెందిన యువకుడు ఎగురవేశాడు. సహకార శాఖలో పనిచేస్తున్న జిల్లాకు చెందిన రమణారెడ్డి కుమారుడు అఖిల్ అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. ఈయన దేశభక్తితో ఆగస్టు 15న స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకుని వినూత్నరీతిలో తన జాతీయతను చాటుకోవాలని భావించాడు. వాషింగ్టన్‌లో సుమారు 2వేల అడుగుల ఎత్తులో స్కై డైవింగ్ ద్వారా వినూత్న రీతిలో మువ్వన్నెల జెండాను ప్రదర్శించాడు. దీనిపై అతడి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

ఐఏఎస్, ఐపీఎస్‌లు ఇకనైనా మారాలి

- మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి



అనంతపురం, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ఇకనైనా మారాలని తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి సూచించారు. హైదరాబాదులోని తన నివాసం నుంచి బుధవారం వీడియో విడుదల చేశారు. కొందరు ఐపీఎస్‌లకు డీజీపీ ద్వారకా తిరుమలరావు మెమోలు జారీ చేయడం పట్ల ఆయన స్పందించారు. రాజకీయ నాయకులుగా తాము కేసుల్లో ఉంటే... షరతులతో కూడిన బెయిల్ కోర్టులు ఇస్తాయని, ఉదయమే స్టేషన్‌కు వెళ్లి సంతకాలు పెట్టండని కోర్టులు ఆదేశిస్తాయని అన్నారు. ఇలాంటి పరిస్థితి ఐపీఎస్‌లకు రావడం బాధాకరమని అన్నారు. ఐపీఎస్‌లుగా ఉన్న మీకు కండిషన్ బెయి లా..? మాకు కండిషన్ బెయిల్ కోర్టు ఇస్తుంది. మీకు డీజీపీ కండిషన్ బెయిల్ ఇచ్చారు. మేమన్నా స్టేషన్‌కు వెళ్లి సంతకం చేసి వస్తాం. మీరు సంతకం చేసి అక్కడే ఉండాలట. మమ్మల్ని ఏ విధంగా కష్టపెట్టారో... ప్రజలను ఏ విధంగా కష్టపెట్టారో ఆలోచించుకోండి' అని వ్యాఖ్యానించారు. 'తప్పు చేశారు.. అనుభవించాలనైతే చెప్పనుగాని, కండిషన్‌లు వద్దు వదిలిపెట్టండి.. వీఆర్‌లో పెట్టండి' అని డీజీపీని ఆయన కోరారు.

టీబీపీ గేట్ మీట్

- ✦ స్టాప్‌లాగ్, క్రస్ట్‌గేట్ ఏర్పాటుకు ఉన్నతస్థాయి కమిటీ
- ✦ డిజైన్, డ్రాయింగ్ అప్రూవల్ బాధ్యత కమిటీకే..
- ✦ 1,621 అడుగుల లెవల్‌లో స్టాప్‌లాగ్ గేటు
- ✦ సాధ్యం కాకపోతే 1,617 అడుగులకు తగ్గింపు
- ✦ తుంగభద్ర ప్రాజెక్టు బోర్డు అత్యవసర సమావేశం
- ✦ వర్చువల్ భేటీలో కీలక నిర్ణయాలు



క్రస్ట్ గేట్ల నుంచి నీటి ప్రవాహం

కర్నూలు, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): తుంగభద్ర డ్యాంలో కొట్టుకుపోయిన 19వ గేటు పునరుద్ధరణ, తాత్కాలికంగా స్టాప్‌లాగ్ ఎలిమెంట్ ఏర్పాటు, డిజైన్, డ్రాయింగ్ అప్రూవల్ వంటి వాటి కోసం ఉన్నత స్థాయి సాంకేతిక నిపుణుల కమిటీని నియమిస్తూ తుంగభద్ర ప్రాజెక్టు బోర్డు (టీబీపీ) నిర్ణయం తీసుకుంది. బోర్డు చైర్మన్ వీరేంద్ర శర్మ అధ్యక్షతన బుధవారం రాత్రి వర్చువల్ విధానంలో అత్యవసర సమావేశం జరిగింది. ఈ నెల 10న శనివారం రాత్రి ఎత్తిన గేట్లను దింపుతుండగా చైన్‌లింక్ తెగిపోయి 19వ గేటు వరదకు కొట్టుకుపోయిన సంగతి తెలిసిందే. గేటు పునరుద్ధరణ, తాత్కాలిక స్టాప్‌లాగ్ ఏర్పాటుపై బోర్డు సభ్యులుగా ఉన్న కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు గేట్ల నిపుణుడు, సలహాదారులు కన్నయ్యనాయుడు ఆదివారం రాత్రికే టీబీపీ డ్యాం చేరుకొని స్టాప్‌లాగ్ ఎలిమెంట్ తయారీ, ఏర్పాటుపై దృష్టి సారించారు. ఏపీ ప్రభుత్వం ప్రిన్సిపల్ సెక్రెటరీ సాయిప్రసాద్ బోర్డులోనే తిష్టవేసి స్టాప్‌లాగ్ గేటు అమర్చే పనులు పర్యవేక్షిస్తున్నారు. కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, ఏపీ మంత్రులు నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు తదితరులు డ్యాంను పరిశీలించి, పలు సూచనలు చేశారు. అదే క్రమంలో గేట్స్ ఎక్స్‌పర్ట్ కన్నయ్యనాయుడు ఇప్పటికే టీబీపీ బోర్డు అధికారులు, ఇంజనీర్లతో సమావేశమై పలు సూచనలు చేశారు. ఈ నేపథ్యంలో బోర్డు అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

టీబీపీ బోర్డు నిర్ణయాలు

● స్టాప్‌లాగ్ ఎలిమెంట్ ఏర్పాటు, గేటు పునరుద్ధరణ, ఇతర పనుల కోసం టీబీపీ బోర్డు సెక్రటరీ, బోర్డు ఐబీ సీఈ, ఎస్ఈ, హెచ్చెల్సీ డివిజన్ ఈఈ మొత్తం నలుగురు సభ్యులతో కూడిన ఉన్నత స్థాయి సాంకేతిక నిపుణుల కమిటీ ఏర్పాటు. ఈ కమిటీ ఆమోదంతోనే గేటు డిజైన్, డ్రాయింగ్ అప్రూవల్, అవసరమైన పనులు చేసేందుకు పరిపాలన అనుమతులు ఇవ్వాలి. పురోగతి క్రమం తప్పకుండా పర్యవేక్షించాలి. సకాలంలో పనులు పూర్తి చేయడానికి అవసరమైన నిర్ణయాలు, సాంకేతిక సమస్యలు తలెత్తితే నిపుణులను సంప్రదించడం, థర్డ్‌పార్టీ క్వాలిటీ కంట్రోల్ ఏజెన్సీ నియమించడం కమిటీ బాధ్యత.

● టీబీ డ్యాం స్పిల్‌వే లెవల్ 1,613 అడుగులలో 43 టీఎంసీలు, 1,617 అడుగుల్లో 54 టీఎంసీలు, 1,621 అడుగులలో 63 టీఎంసీ నీటి నిల్వ ఉంటుంది. డ్యాంలో ఉన్న నీటిని సాధ్యమైనంత వరకు కాపాడుకునేలా 1,621 అడుగుల లెవల్‌లో స్టాప్‌లాగ్ ఎలిమెంట్ ఏర్పాటు చేయాలి. అది సాధ్యం కాకపోతే 1,617 అడుగులకు స్టాప్‌లాగ్ ఏర్పాటు చేసి.. వీలైనంత మేర నీటిని ఆదా చేయాలి.



టీబీ డ్యాం

● గేటు కొట్టుకుపోయిన తక్షణమే డ్యాం గేట్స్ ఎరెక్షన్‌లో అనుభవం కలిగిన గేట్స్ ఎక్స్‌పర్ట్ కన్నయ్యనాయుడును సంప్రదించగా.. ఆయన తాత్కాలిక పునరుద్ధరణ కోసం ఐదు సెగ్మెంట్లలో స్టాప్‌లాగ్ గేట్ల కోసం డిజైన్, డ్రాయింగ్ ఇచ్చారు. ఆమేరకు పనులు చేసి.. నీరు క్రెస్ట్ స్థాయికి దిగువకు తగ్గిన వెంటనే శాశ్వత పునరుద్ధరణ పనులు చేపట్టాలి.

● స్టాప్‌లాగ్ ఏర్పాటు కోసం దాదాపు రూ.2.50 కోట్లు ఖర్చు అవుతుంది. అత్యవసర ప్రాతిపదికన తాత్కాలిక పునరుద్ధరణ కోసం పరిపాలన అనుమతులు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో నాన్-ప్లాన్ గ్రాంట్ ఏపీ ప్రభుత్వం ఒక్క పైసా కూడా ఇవ్వలేదు. గేటు పునరుద్ధణకు అవసరమైన నిధులు హెచ్చెల్సీ ఎల్లెల్సీ హెడ్ ఆఫ్ అకౌంట్ నుంచి తీసుకోవడానికి అనుమతి ఇవ్వాలని కోరారు. ఇందుకు ఏపీ, కర్ణాటక ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు ఆమోదం తెలిపారు.

● గేటు తెగిపోయిన సమయంలో 1,633 అడుగుల లెవల్‌లో 105.788 టీఎంసీలు నీటి నిల్వ ఉంది. మూడు రోజుల్లో 13 టీఎంసీలు విడుదల చేస్తే.. మరో మూడు రోజుల్లో 40 టీఎంసీలు విడుదల చేయాల్సి ఉంది. అప్పుడు 1,621 అడుగుల స్థాయికి చేరుకుంటుంది. అప్పుడే స్టాప్‌లాగ్ గేటు ఏర్పాటుకు అనుకూలంగా ఉంటుంది. స్టాప్‌లాగ్ గేట్ ఏర్పాటు తరువాత ఈ వర్షాకాలంలో సాధ్యమైనంత వరకు డ్యాంను నింపడానికి ప్రయత్నం. గేట్ పునరుద్ధరణ, స్టాప్‌లాగ్ ఎలిమెంట్ ఏర్పాటుపై గేట్స్ ఎక్స్‌పర్ట్ కన్నయ్యనాయుడు ఎలాంటి సూచన చేసినా కమిటీ పరిశీలించాలి.

● గేటు కొట్టుకుపోవడానికి కారణాలు తెలుసుకోవడానికి మెకానికల్ ఇంజనీరింగ్ నిపుణులతో కమిటీ వేయాలని బోర్డు చైర్మన్ ప్రతిపాదనను ఆమోదించారు. వర్చువల్‌గా జరిగిన ఈ సమావేశంలో బోర్డు చైర్మన్ వీరేంద్రశర్మ సహా కర్ణాటక ప్రభుత్వ జలవనరుల శాఖ కార్యదర్శి కృష్ణమూర్తి బికులకర్ణి, ఏపీ ఇరిగేషన్ ఈఎన్‌సీ ఎం.వెంకటేశ్వర రావు, తెలంగాణ ఈఎన్‌సీ, బోర్డు సెక్రటరీ ఓ.రామకృష్ణారెడ్డి, ప్రత్యేక ఆహ్వానితులు సీడబ్ల్యూసీ చైర్మన్ కుశ్విందర్ వోహ్రా, కర్ణాటక అదనపు ప్రధాన కార్యదర్శి గౌరవ్‌గుప్తా, ఏపీ ప్రత్యేక కార్యదర్శి సాయిప్రసాద్, బోర్డు ఎస్ఈ శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక ప్రణాళికతో అనంత అభివృద్ధి



భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

అనంతపురం రూరల్, ఆగస్టు 14: ప్రత్యేక ప్రణాళికలతో అనంతను అన్ని విధాల అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. రూరల్ మండలం అనంతపురం అర్బన్ పరిధిలోని ఎ.నారాయణపురం చెక్ డ్యాంపై వంతెన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి మంత్రితో పాటు, ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్, ఎంఎస్ రాజు, టీడీపీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకట శివుడు యాదవ్, శ్రీధర్‌చౌదరి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. భూమి పూజ అనంతరం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ జిల్లాకు సంబంధించిన అనేక అంశాలను పార్లమెంట్‌లో ప్రస్తావించినట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, స్మార్ట్ సిటీ వంటి కార్యక్రమాలు త్వరలోనే ప్రారంభిస్తామ న్నారు. హార్టికల్చర్ దిగుబడులను ఇతర దేశాలకు ఎగుమతి చేసేందుకు ఎయిర్‌పోర్టు తీసుకు వచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా నెలకొన్న బ్రిడ్జి సమస్యకు పరిష్కరం చూపుతున్నామన్నారు. రూ.4.96 కోట్లతో వంతెన నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. బ్రిడ్జి నిర్మాణం వల్ల కోటంక, మర్తాడు గ్రామాలకు వెళ్లేందుకు దూరం తగ్గుతుందన్నారు. కార్యక్రమంలో ఎంఈడీఓ పుల్లయ్య, పంచాయతీ కార్యదర్శి అశోక్‌బాబు, టీడీపీ నాయకులు గంగారామ్, రాయల్‌మురళీ, డిష్‌నాగరాజు, ఓబులపతి, నాగరాజు, రఘునాథరాయల్, దళవాయి వెంకటనారాయణ, కుంచెపు వెంకటేష్, లక్ష్మీనరసింహాలు, కూచి హరి తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తిని చాటుదాం: మంత్రి సవిత

● పెనుకొండలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న మంత్రి సవిత, కూటమి నాయకులు

పెనుకొండ, ఆగస్టు 14: స్వాతంత్ర్య దినోత్సవంలో ప్రతి భారతీయుడు పాల్గొని, నాటి స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తిని చాటుదామని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళిశాఖ మంత్రి సవిత పిలుపునిచ్చారు. నగర పంచాయతీ ఆధ్వర్యంలో పట్టణంలో బుధవారం హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి సవిత హాజరై జెండా ఊపి, ర్యాలీని ప్రారంభించారు. పట్టణంలోని గాంధీజీ విగ్రహానికి పూలమాలలువేసి, ర్యాలీ చేపట్టారు. అంబేడ్కర్ సర్కిల్ మీదుగా ఎన్టీఆర్ సర్కిల్‌కు చేరుకుని, అక్కడ మానవహారంగా ఏర్పడ్డారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ.. ఎందరో మహనీయులు త్యాగాలు చేసి, దేశానికి స్వాతంత్ర్యం సాధించి పెట్టారన్నారు. వారి పోరాటాలను స్మరించుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని జిల్లాలోని ప్రతి మండలం, గ్రామం వాడవాడలా నిర్వహించాలన్నారు. జాతీయ జెండాను ఎగుర వేయాలన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్, కూటమి నాయకులు, పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

స్ఫూర్తి చిహ్నం

- ● ఐదు దశాబ్దాల అపురూప జ్ఞాపకం....!
- ● స్వాతంత్ర్యం సిద్ధించి 25 ఏళ్లు గడిచిన సందర్భంగా ఆవిష్కరణ
- ● జ్ఞాపకంగా శారద స్కూల్‌లో శిలాఫలకం
- ● అలనాటి సమరయోధుల ఆవిష్కరణ





అరుదైన శిలాఫలకం

రాజ్యాంగ ప్రవేశిక ముఖ్యసారాంశం

అనంతపురం విద్య, ఆగస్టు 14: మన దేశ స్వాతంత్ర్య పోరాటం గురించి ఎంత చెప్పినా తక్కువే. ఎందరో సమరయోధుల త్యాగం వల్ల లభించినది నేటి మన స్వాతంత్ర్యం. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 25 ఏళ్ల గడిచిన సందర్భంగా అప్పట్లో అనంతపురం నగరంలో వేడుకలు ఘనంగా చేసుకున్నారు. ఇందుకు సాక్ష్యంగా ఒక శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఇప్పుడు అది 5 దశాబ్దాల పైబడిగా జ్ఞాపకంగా నిలిచింది. అంతటి అపురూప జ్ఞాపకం కూడా ఆదరణ లభించక.... సామాన్య బండగా నిలిచింది.

శారదా స్కూల్‌లో అపురూప జ్ఞాపకం...



ముఖ్యమైన చిహ్నాలు, ముద్రలు

నగరంలోని 1వ రోడ్డులో ఉన్న శారద మున్సిపల్ హైస్కూల్‌లో సుమారు 52 ఏళ్ల కిందట ఒక శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. స్వాతంత్ర్యం సిద్ధించి 25 ఏళ్లు పూర్తయిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ....ఈ శిలాఫలకాన్ని ఆవిష్కరించా రు. స్వాతంత్ర్యం వచ్చి పాతికేళ్లు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగంలోని ప్రవేశిక మాటలను గుర్తు చేస్తూ...ఈ శిలాఫలకం ఏర్పాటు చేయించారు. శిలాఫలకం వెనుకవైపు జిల్లాకు చెందిన నాటి ప్రముఖులు, స్వాతంత్ర్య సమరయోధులు డాక్టర్ నీలం సంజీవరెడ్డి, వరదా చిన్నప్ప, ఐద్దైకల్లు సదాశివన్, పెద్దగొండి కొండప్ప, ఆర్. లక్ష్మణచార్యులు, వల్లూరు రామారావు, లింగుట్ల వెంకటప్ప,కె.నారాయణప్ప, మేడా వెంకటాచలం, జి. రామక్రిష్ణ, పప్పూరు రామాచార్యుల పేర్లు చెక్కించారు.

ఆదరణ ఏదీ..?



స్వాతంత్ర్య సమరయోధులు, ప్రముఖుల పేర్లు

ఈ అపురూప శిలాఫలకం 5 దశాబ్దాల కిందటిది. శారదా స్కూల్‌లో ఉన్న శిలాఫలకం మన నగరంలో ఉన్న ఇతర ప్రముఖ స్వాతంత్ర్య ఘట్టాలకు సంబంధించిన స్మృతుల్లో ఒకటిగా చెప్పవచ్చు. అంతటి అపురూప జ్ఞాపకంగా నిలిచినా...ఆదరణ లేదని స్పష్టమవుతోంది. స్కూల్ ఆవరణలో ఓ మూలన అలా నిలిచిపోయింది. మన స్వాతం త్ర్య సంగ్రామ స్ఫూర్తిని, భారత రాజ్యాం గ గాంభీర్యాన్ని, సార్వభౌమత్వాన్ని చాటి చెప్పేలా నిలిచిన ఈ అపురూప శిలాఫలకాన్ని ఇలా మూలన కాకుండా.. జిల్లా, నగర ప్రజలు, పౌరులు చూసి స్ఫూర్తి పొందేలా ఆదరణ కల్పించాల్సిన అవసరం ఉంది. జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు ఆ దిశగా అడుగేస్తారని ప్రజలు ఆశిస్తున్నారు.

రైతుపై ఎలుగుబంట్ల దాడి



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రైతు రామన్న

కళ్యాణదుర్గం, ఆగస్టు 14: మండలంలోని ఉప్పొంక గ్రామంలో రామన్న అనే రైతుపై రెండు ఎలుగుబంట్లు దాడి చేశాయి. బాధితుడు తెలిపిన మేరకు... బుధవారం తెల్లవారుజామున వ్యవసాయ తోట వద్దకు బయల్దేరాన్నాడు. దారి మధ్యలో ముళ్లపొదల్లో దాగి ఉన్న రెండు ఎలుగుబంట్లు ఒక్కసారిగా దాడి చేశాయన్నారు. గట్టిగా అరవడంతో అవి సమీప అటవీ ప్రాంతంలోకి పారిపోయినట్లు తెలిపారు. తన అరుపులు విని వచ్చిన కొంతమంది కళ్యాణదుర్గం ఆస్పత్రికి తరలించినట్లు వెల్లడించారు. బాధితుడికి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ మధ్యకాలంలో కళ్యాణదుర్గం ప్రాంతంలో ఎలుగు బంట్ల దాడులు రోజురోజుకు ఎక్కువైపోతున్నాయి. దీంతో రాత్రివేళల్లో వ్యవసాయ పొలాల్లోకి వెళ్లాలంటే రైతులు భయపడే పరిస్థితి నెలకొంది. అటవీ అధికారులు స్పందించి వన్యమృగాల నుంచి రక్షించాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

పారా మెడికల్ కోర్సుల్లో ప్రవేశానికి గడువు పొడిగింపు

అనంతపురం టౌన్, ఆగస్టు 14: పారామెడికల్ కోర్సుల్లో ప్రవేశానికి గడువు పొడిగించినట్లు డీఎంహెచ్ఓ డాక్టర్ ఈ.బీదేవి, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మాణిక్యాలరావు, పారామెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గఫూర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. సెప్టెంబరు 2 వరకు గడువు పొడించారన్నారు.

ఇంటర్వ్యూల వాయిదా

అనంతపురం సెంట్రల్, ఆగస్టు 14: ఎస్కేయూలో అకడమిక్ కన్సల్టెంట్‌ల ఇంటర్వ్యూలను వాయిదా వేసినట్లు వీర్వో ప్రొఫెసర్ రామగోపాల్ బుధవారం ప్రకటనలో తెలిపారు. 2024-25 సంవత్సరానికి వర్సిటీలోని పలు విభాగాల్లో అకడమిక్ కన్సల్టెంట్స్‌గా పనిచేసేందుకు 13, 14న వాన్ ఇంటర్వ్యూలు నిర్వహించామన్నారు. తెలుగు విభాగంలో ఇంటర్వ్యూలను వాయిదా వేశామని తిరిగి 16న నిర్వహిస్తారని తెలిపారు.

కోటగోడను ఢీకొట్టిన లారీ - కదిలిన రాళ్లు



కోటగోడను ఢీకొన్న లారీ, పక్కకు కదిలిన గోడరాళ్లు

పెనుకొండ, ఆగస్టు 14: పట్టణంలోకి ప్రవేశించే క్రమంలో మంగళవారం రాత్రి ఓ లారీ గోరంట్ల ఊరువాకిలి వద్ద ఉన్న కోట గోడను ఢీకొట్టింది. దీంతో విజయనగర రాజుల కాలంలో నిర్మితమైన కోటగోడ పాక్షికంగా దెబ్బతింది. ఆరు అతిపెద్దరాళ్లు పక్కకు కదిలాయి. లారీ కదలకపోవడంతో ట్రాఫిక్ జామ్ అయింది. రాత్రివేళ కావడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు. పురావస్తుశాఖ సిబ్బంది, పోలీసులు అక్కడకు చేరుకుని లారీని వెలికితీశారు. పురావస్తుశాఖ అధికారుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

ఉత్తమ విద్యుత్ కేంద్రంగా సోమందేపల్లి

● అవార్డు అందుకోనున్న ఏఈ



ఏఈ సంజీవప్ప

హిందూపురం(సోమందేపల్లి), ఆగస్టు 14: సోమందేపల్లి విద్యుత్ కార్యాలయానికి ఉత్తమ అవార్డు దక్కింది. ఆంధ్రప్రదేశ్‌లోని మూడు డిస్కంలలో ఐదు ఉమ్మడి జిల్లాలైన అనంతపురం, కర్నూలు, కడప, చిత్తూరు, నెల్లూరుల్లోని 300సెక్షన్‌లలో... సరైనకాలంలో విద్యుత్ బిల్లులు వసూలు చేయడం, లిస్ట్ ఇన్ అరియర్స్ వల్ల సోమందేపల్లి విద్యుత్ కార్యాలయం ఉత్తమ అవార్డుకు ఎంపికైనట్లు స్థానిక సిబ్బంది తెలిపారు. తిరుపతిలో గురువారం నిర్వహించే స్వాతంత్ర్య వేడుకల్లో ఏఈ సంజీవప్ప అవార్డు అందుకోనున్నారు.

విద్యుత్‌శాఖ డీఈకి ఉత్తమ పురస్కారం



డీఈ ఏవీఎస్ ప్రసాద్

మడకశిరటౌన్, ఆగస్టు 14: విద్యుత్ శాఖ మడకశిర సబ్ డివిజన్‌లో పనిచేస్తున్న డిప్యూటీ ఇంజనీర్ (డీఈ) ఏవీఎస్ ప్రసాద్ 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అందించే ఉత్తమ పురస్కారానికి ఎంపికయ్యారు. ఆయన గురువారం ఉదయం తిరుపతిలో జరిగే స్వాతంత్ర్య వేడుకల్లో పురస్కారం అందుకోనున్నట్లు విద్యుత్ శాఖ ఉద్యోగులు తెలిపారు.

పండ్లతోటల పెంపకాన్ని ప్రోత్సహించండి : ఏపీడీ

రొళ్ల, ఆగస్టు 14 : పండ్లతోటల పెంపకం పట్ల రైతులకు అవగాహన పెంచాలని ఏపీడీ లక్ష్మీనారాయణ.. ఉపాధి సిబ్బంది సూచించారు. ఆయన బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూలీల శాతం పెంచాలని, పండ్లతోటల పెంపకానికి ఎంపికచేసిన భూముల్లో గుంతలు తీయించి మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో ఏపీఓ ఓబుళప్ప, ఈసీ మారేగౌడ్, టీఏ సుందర్‌రాజ్, ఎస్‌ఏలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై ఏపీఓ సమీక్ష

మడకశిర(అమరాపురం), ఆగస్టు 14: ఉపాధి హామీ సిబ్బందికి గత వారం కల్పించిన పనులపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏపీఓ జగదీష్ బుధవారం సమీక్ష నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కూలీలను అధికంగా పెంచాలని, అడిగిన ప్రతి కూలీకి ఉపాధి చూపాలని ఉపాధి సిబ్బందికి సూచించారు. అల్లనేరేడు, జామ, మామిడి, సపోటా, డ్రాగన్‌ఫ్రూట్ పండ్లమొక్కలు కావాల్సిన రైతులు దరఖాస్తు చేసుకొంటే ఉచితంగా అందిస్తా మని ఏపీఓ తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ భాస్కర్, టెక్నికల్ అసిస్టెంట్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, కంప్యూటర్ ఆపరేటర్ తదితరులు పాల్గొన్నారు.

చెట్టు నుంచి పడి విద్యార్థికి అస్వస్థత

గోరంట్ల, ఆగస్టు 14: మండలంలోని కమ్మలవాండ్లపల్లికి చెందిన చంటి అనే పదో తరగతి విద్యార్థి కొబ్బరి చెట్టు పైనుంచి పడడంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. కమ్మలవాండ్లపల్లికి చెందిన వడ్డె గంగులప్ప, అక్కులమ్మ ఒక్కగానొక్కకుమారుడు చంటి ఓడీసీ మండలంలోని గౌనిపల్లి ఉన్నతపాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. తల్లి అక్కులమ్మ విరేచనాలతో అనారోగ్యానికి గురికావడంతో కొబ్బరినీరు తాగించాలని తండ్రి, కొడుకు బంధువుల వ్యవసాయ తోటలోకెళ్లి కాయలు కోసే ప్రయత్నం చేశారు. కుమారుడ చంటి కొబ్బరి చెట్టు ఎక్కి కాయలు కోస్తుండగా కొబ్బరి మట్ట ఊడిపోవడంతో కాలుజారి పట్టుతప్పి కిందపడ్డారు. కింద ఉన్న తండ్రి పరిస్థితి గమనించి కుమారుడిని పట్టుకునే ప్రయత్నం చేశాడు. అయితే అదుపు తప్పి తండ్రి కొడుకులిద్దరు కిందపడ్డారు. చంటి తల భూమిని వేగంగా తాకడంతో తీవ్ర అస్వస్థతతో అపస్మారకస్థితిలోకి వెళ్లాడు. వెంటనే కుటుంబసభ్యులు ద్విచక్రవాహనంపై గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. డాక్టర్ వినోద్‌కుమార్ చికిత్సలు చేసి, మెరుగైన వైద్యం కోసం 108లో బెంగళూరు తీసుకెళ్లాలని సూచించారు.

విద్యుత్ స్తంభానికి అల్లుకున్న తీగల తొలగింపు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

మడకశిరటౌన్, ఆగస్టు 14 : మడకశిర నగర పంచాయతీ పరిధిలోని బేగార్లపల్లి సమీపంలో ఉన్న గార్మెంట్ పరిశ్రమ వద్ద రోడ్డు పక్కనే ఉన్న కరెంటు స్తంభాన్ని చెట్టు తీగలు కొంత కాలంగా అల్లుకున్నాయి. అయినా అధికారులు పట్టించుకోలేదు. దీనిపై బుధవారం ఆంధ్రజ్యోతి దినపత్రికలో 'అల్లుకుపోతున్న ప్రమాదం' అన్న శీర్షికతో కథనం ప్రచురితమైంది. దీని పై స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు బుధవారం ఉదయమే కరెంటు స్తంభానికి అల్లుకొన్న చెట్టుతీగలను, స్తంభం చుట్టూ పెరిగిన మొక్కలను తొలగించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

● మరొకరికి గాయాలు

పెనుకొండ రూరల్, ఆగస్టు 14 : మండలంలోని హరిపురం వైజంక్షన్ వద్ద బుధవారం మహిళను ఢీకొని ద్విచక్రవాహనం బోల్తాపడిన ప్రమాదంలో యువకుడు నరేంద్ర (30) మృతిచెందాడు. కియ పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని గుట్టూరుకు చెందిన నరేంద్ర బుధవారం పెద్దచెరువుకట్ట ఆంజనేయస్వామి ఆలయంలో బంధువుల వివాహానికి వెళ్లాడు. దుస్తులు మార్చుకునేందుకు ఉదయం ఆలయం వద్ద నుంచి ద్విచక్రవాహనంలో గుట్టూరుకు బయలుదేరాడు. హరిపురం వైజంక్షన్ వద్ద రోడ్డు దాటుతున్న కురుబవాండ్లపల్లికి చెందిన పార్వతిని ఢీకొట్టి, అదుపుతప్పి బోల్తాపడ్డాడు. ప్రమాదంలో నరేంద్ర, పార్వతి తీ వ్రంగా గాయపడ్డారు. వారిని స్థానికులు పెనుకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. నరేంద్ర పరిస్థితి విషమంగా ఉండటంతో అనంతపురం తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. కేసు నమోదుచేసి, దర్యాప్తు చేస్తున్నట్లు కియ ఏఎస్ఐ నజీర్ తెలిపారు. నరేంద్ర మృతదేహాన్ని పెనుకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ద్విచక్రవాహనాలు ఢీకొని ఒకరు..

పావగడ, ఆగస్టు 14: స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలోని బైరాపురం గ్రామంవద్ద బుధవారం సాయంత్రం రెండు ద్విచక్రవాహనాలు ఢీకొనగా.... ఆంధ్రాలోని రొద్దం మండలం పెద్దగువ్వలపల్లికి చెందిన బెస్త రామాంజినేయులు (58) అక్కడికక్కడే మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. అతడి కుమారుడు కోటి, పాతర్లపల్లికి చెందిన మద్దిలేటి ఇద్ద రూ తీవ్ర గాయాలపాలైనట్లు తెలిపారు. పెద్దగువ్వలపల్లికి చెందిన బెస్త రామాంజినేయులు, అతడి కుమారుడు కోటి ద్విచక్రవాహనంలో మండల కేంద్రమైన రొద్దం నుంచి పావగడకు వెళ్తున్నారు. వారు బైరాపురం గేటువద్దకు రాగానే కొడమరుగు నుంచి పాతూరుకు వెళ్తున్న మద్దిలేటి ద్విచక్రవాహనాన్ని ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో రామాంజినేయులు తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. కోటి, మద్దిలేటికి తీవ్రగాయాలుకాగా పావగడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్సలు అందించి మెరుగైన చికిత్స కోసం బెంగళూరుకు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ సురేష్ తెలిపారు. మృతుడు రామాంజనేయులుకు భార్య, ఇద్దరు కుమారులున్నట్లు తెలిసింది.

ఉత్సాహంగా.. హర్ ఘర్ తిరంగా..



అధికారులు, విద్యార్థుల ర్యాలీ



చౌళూరులో జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, పరిగిలో మానవహారం

హిందూపురం అర్బన్, ఆగస్టు 14: ప్రధాని నరేంద్రమోదీ పిలుప మేరకు ప్రతి ఇంటిపై జాతాయ జెండా ఎగురవేయాలంటూ చౌళూరు జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు జాతీయజెండా చేతబూని గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడతూ... బ్రిటిష్ పాలన నుంచి విముక్తి కోసం పోరాటంలో భాగంగా హిందూపురానికి 15 కిలోమీటర్ల దూరంలో ఇప్పటి కర్ణాటక రాష్ట్రంలోని విదురాశ్వత్థంలో స్వాతంత్ర సమరయోదులు సమా వేశం నిర్వహించారన్నారు. విషయం తెలుసుకున్న బ్రిటిష్ వారు పంజాబ్‌లోని జలియన్‌వాలాబాగ్‌లో మాదిరిగా ఇక్కడ కాల్పులు జరుపగా ఎంతో మంది వీరమరణం పొందారన్నారు. అందులో చౌళూరు వాసులు ఎక్కువ మంది ఉన్నార ని విద్యార్థులకు వివరించారు. అనంతరం వారి పోరాట పటిమకు గుర్తుగా చౌ ళూరులో ఏర్పాటు చేసిన అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించి, భారీ జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం. నరసింహమూర్తి, రాజశేఖర్‌రెడ్డి, సుజాత, కిరణ్‌కుమార్, వెంకటప్రసాద్, చిత్తప్ప, తదితరులు ఉన్నారు.

హిందూపురం(పరిగి): హర్‌ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా పరిగి మండల కేంద్రంలో బుధవారం ఉదయం ఉన్నత పాఠశా ల విద్యార్థులతో ప్రతిఇంటిపై జాతీయజెండా ఎగురవేసి దేశభక్తిని చాటుకోవాలంటూ ర్యాలీ చేపట్టారు. అంబేడ్కర్ సర్కిల్‌లో విద్యార్థులు మానవహారం ఏర్పాటుచేసి దేశ భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హసీనాసుల్తానా, ఎంఈఓ లక్ష్మీదేవి, ఎంపీడీఓ కార్యాలయం ఏఓ అశ్వత్థప్ప, టీడీపీ మండల కన్వీనర్ గోవిందరెడ్డి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృపసత్యనారాజ్, టీడీపీ నాయకులు, ఉపాధ్యాయ సంఘం ప్రజలు పాల్గొన్నారు.

డ్రైనేజీని పరిశీలించిన మంత్రి



డ్రైనేజీని పరిశీలిస్తున్న మంత్రి సవిత

పెనుకొండ, ఆగస్టు 14 : పట్టణంలో మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి బోయగేరి రహదారిలోని మురుగుకాలువలు పొంగి పొర్లాయి. దీంతో డ్రైనేజీ నీరంతా రోడ్లపై ప్రవహించడంతో వీధులన్నీ అపరిశుభ్రంగా మారాయి. ప్రజల వినతి మేరకు మంత్రి సవిత బుధవారం ఉదయం అక్కడికి వెళ్లారు. స్థానికులతో మాట్లాడి సమస్యను తెలుసుకున్నారు. డ్రైనేజీని పరిశీలించారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని అక్కడే ఉన్న మునిసిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్‌ను ఆదేశించారు.

ఉపాధ్యాయ సమస్యలపై మంత్రికి వినతి

పెనుకొండ, ఆగస్టు 14: ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపీటీఎఫ్ నాయకులు రాష్ట్ర బీసీ సంక్షేమం, చేనేత జౌళిశాఖ మంత్రి సవితకు వినతిపత్రం అందించారు. ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కోడూరు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి చంద్ర, నాయకులు ముత్యాలప్ప, నాగరాజు, కరణం రఘునాథ్‌రావు తదితరులు బుధవారం మంత్రిని స్థానిక ఆర్ అండ్‌బీ అతిథి గృహంలో కలిసి విన్నవించారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు రవికుమార్, నీరుగంటి ఆంజనేయులు, చంద్రమౌళి, సంజీవరాయుడు, వెంకటరమణనాయక్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

● న్యాయాధికారి కంపల్లె శైలజ



విద్యార్థినులతో సమస్యలు అడిగి తెలుసుకుంటున్న న్యాయాధికారి

లేపాక్షి, ఆగస్టు 14: విద్యార్థులకు అధికారులు అన్ని సౌకర్యాలు కల్పించాలని హిందూపురం సెకెండ్ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ కోర్టు న్యాయాధికారి కంపల్లె శైలజ అన్నారు. న్యాయాధికారి బుధవారం స్థానిక కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాన్ని సందర్శించారు. పాఠశాలలోని వంటగదిని, తరగతి గదులను, విశ్రాంతి గదులను మరుగుదొడ్లను పరిశీలించారు. అనంతరం విద్యార్థినులతో మాట్లాడి సమస్యను అడిగి తెలుసుకున్నారు. న్యాయాధికారి వెంట తహసీల్దార్ సౌజన్యలక్ష్మి, ఎస్ఐ గోపి, కేజీబీవీ సిబ్బంది ఉన్నారు.

మునిసిపల్ ఉద్యోగుల గౌరవాధ్యక్షుడిగా నాగరాజు



గౌరవాధ్యక్షుడు నాగరాజును సన్మానిస్తున్న మునిసిపల్ ఉద్యోగులు

హిందూపురం, ఆగస్టు 14: మునిసిపల్, సచివాలయ ఉద్యో గుల జేఏసీ పట్టణ గౌరవాధ్యక్షుడిగా టీడీపీ నాయకుడు నాగరాజును ఎన్నుకున్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బుధవారం సమావేశమైన మునిసిపల్ ఉద్యోగులు, కార్మికులు జేఏసీని ఏర్పాటు చేసుకుని, నాగరాజును గౌరవాధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఉద్యోగుల సమస్యలను వాటిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. ఉద్యోగ ఏజేసీ ఉపాధ్యక్షులుగా రామాంజినేయులు, వీరాల చంద్ర, సలహాదారులుగా శోభన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, శంకర్, భగవంతప్ప, హరినాథ్‌తోపాటు మరికొందరు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

సరిహద్దు గ్రామాల్లో నిఘా పెంచాలి

సెబ్ డిప్యూటీ కమిషనర్



సిబ్బందికి సూచనలిస్తున్న సెబ్ డిప్యూటీ కమిషనర్ విజయశేఖర్

మడకశిర రూరల్, ఆగస్టు 14: ఆంధ్రా, కర్ణాటక సరిహద్దు ప్రాంతాల్లో నిఘా మరింత పెంచాలని సెబ్ డిప్యూటీ కమిషనర్ విజయశేఖర్ తెలిపారు. ఆయన బుధవారం మడకశిర లోని సెబ్ కార్యలయాన్ని తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. అనంతర సరిహద్దు ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మడకశిర నియోజకవర్గం ఎక్కువ గా కర్ణాటక ప్రాంతంలో ఉన్నందున అక్రమ మద్యం తరలిరాకుండా గట్టి నిఘా ఉంచాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట సెబ్ సీఐ ధీరజ్‌రెడ్డి ఉన్నారు.

పోలీస్‌స్టేషన్ తనిఖీ

మడకశిర(అమరాపురం), ఆగస్టు 14: అమరాపురం పోలీస్‌స్టేషన్‌ను పెనుకొండ డీఎస్పీ ఆర్ల శ్రీనివాస్ బుధవారం తనిఖీ చేశారు. అమరాపురం మండలం కర్ణాటక సరిహద్దును ఆనుకొని ఉందని, కావున కర్ణాటక మద్యం, మొబైల్‌గ్యాబ్లింగ్, మట్కా, పేకాట, జూదం, వంటి అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో మడకశిర అర్బన్ సీఐ మనోహర్, రూరల్ సీఐ రాజకుమార్, ఎస్ఐ జనార్ధన్‌నాయుడు, ఏఎస్ఐ రామాంజనేయులు, హెడ్‌కానిస్టేబుల్ మధు, శ్రీనాథ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలపై దృష్టి: ఎస్ఐ

చిలమత్తూరు, ఆగస్టు 14: అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి పెడతామని కొత్తగా బాధ్యతలు తీసుకున్న ఎస్ఐ మున్నీర్ అహమ్మద్ పేర్కొన్నారు. ఆయన బుధవారం ఆయన స్థానిక పోలీస్ స్టేషన్‌లో బాధ్య తలు తీసుకున్నారు. అనంతపురం జిల్లా ఆత్మకూరు మండలం నుంచి ఆయన బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఆయనకు స్టేషన్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

సొసైటీ సభ్యులు ఈకేవైసీ చేయించుకోండి

అగళి, ఆగస్టు 14 : మండల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో గతంలో రూ.300 చెల్లించి సభ్యత్వం పొందిన రైతులు వెంటనే తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని సహకార సంఘం సీఈఓ భోజన్న పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు మండల పరిధిలోని ఏడీసీసీ బ్యాంక్ అనుబంధంగా ఉన్న సంఘాల్లో సభ్యుల ఈకేవైసీ వివరములు కంప్యూటరైజేషన్ చేస్తున్నారని తెలిపారు. సంఘంలో సభ్యత్వం తీసుకుని ఇంతవరకు ఏ విధమైన లావాదేవీలు జరపని సభ్యులు కూడా సభ్యత్వాన్ని పునరుద్ధరించుకోవాలని కోరారు. వివరాలకు ఫోన్ నంబర్లు 9441669529, 8500495684కు సంప్రదించాలన్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

లేపాక్షి, ఆగస్టు 14: కర్ణాటక నుంచి తరలిస్తున్న మద్యాన్ని బుధవారం మండలంలోని కంచిసముద్రం బోర్డు వద్ద స్వాధీనం చేసుకుని ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ గోపీ తెలిపారు. ఎస్ఐ తన సిబ్బందితో కంచిసముద్రం బోర్డులో వాహనాల తనిఖీ నిర్వహిస్తున్నారు. కల్లూరు గ్రామానికి చెందిన రెండు ద్విచక్రవాహనాలను పరిశీలించగా 1392 ఫైవార్ప్ ప్యాకెట్లు, 90టెట్రా ప్యాకెట్ల కర్ణాటక మద్యం పట్టుబడింది. వెంటనే మద్యా న్ని, వాహనాలను స్వాధీనం చేసుకుని, ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. వారిని కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు.

గోరంట్ల: మండలంలోని బూగానిపల్లి క్రాస్‌రోడ్డు వద్ద బుధవారం ఓ వ్యక్తి కర్ణాటక మద్యం తరలిస్తుండగా పోలీసులు అరెస్టు చేసినట్లు సీఐ శ్రీధర్ తెలిపారు. బూగానిపల్లికి చెందిన వ్యక్తి ద్విచక్రవాహనంపై 288 టెట్రాప్యాకెట్ల కర్ణాటక మద్యం తరలిస్తూ పట్టుబడ్డారని తెలిపారు. అతడి నుంచి కర్ణాటక మద్యంతోపాటు, ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ముగిసిన శిక్షణా తరగతులు



రొళ్లలో శిక్షణ సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎంపీడీఓ ఆజాద్

మడకశిర(అమరాపురం), ఆగస్టు 14: సర్పంచులు, కార్యదర్శులకు పంచాయతీల అభివృద్ధి మూడు రోజులపాటు అమరాపురం మండల పరిషత్ కార్యాలయంలో చేపట్టిన శిక్షణ తరగతులు బుధ వారం ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి ఎంపీడీఓ భాస్కర్ హాజరై మెరుగైన పారిశుధ్య నిర్వహణ, చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం నిర్వహణ తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీఓ జగదీష్, జేఈ జగదీష్, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, డిజిటల్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

రొళ్ల: పంచాయతీల అభివృద్ధిపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మూడు రోజులపాటు సర్పంచులు, కార్యదర్శులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం బుధవారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ఎంపీడీఓ ఆజాద్ హాజరై పారిశుధ్యం, వీధిలైట్ల నిర్వహణ తదితర వాటిపై అవగాహన కల్పించారు. అనంతర సర్పంచులకు శిక్షణ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

హిందూపురం(సోమందేపల్లి): సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు మూడురోజులుగా ఇస్తున్న శిక్షణా తరగతులు బుధవారం ముగిశాయి. ఏఓ మురళీకృష్ణ ఆధ్వర్యంలో రీసోర్స్‌పర్సన్ ద్వారా పంచాయతీల అభివృద్ధిపై శిక్షణ ఇచ్చారు. పంచాయతీ పరిధిలోని ప్రతి సమస్యను పరిష్కరించేందుకు సర్పంచులు, కార్యదర్శులు సమష్టిగా కృషిచేయాలని ఏఓ కోరారు.

గుడిబండ: పంచాయతీల అభివృద్ధికి సర్పంచులు, కార్యదర్శులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఎంపీడీఓ రామారావు పేర్కొన్నారు. పంచాయతీల అభివృద్ధిపై స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో బుధవారం సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు మూడోరోజు శిక్షణ తర గతులు నిర్వహించారు. ఎంపీడీఓ వారికి పలు సూచనలు, సలహాలు అందించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ప్రకాశ్, గోవిందప్ప, అమరేష్, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

పైప్‌లైన్ లీకేజీతో తాగునీరు వృథా



పైప్‌లైన్ లీకేజీ అయి వృథాగా వెళ్తున్న నీరు

పరిగి, ఆగస్టు 14 : మండల కేంద్రంలోని బీరలింగేశ్వర దేవస్థానం వద్ద పైపులైను లీకేజీ అయి తాగునీరు వృధాగా వెళ్తోంది. స్థానికులు తెలుపగా వెంటనే పంచాయతీ కార్యదర్శి అరుణ మరమ్మతులు చేయించారు. సమస్యను త్వరగా పరిష్కరించినందుకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.